క్లుప్తంగా

21న శాంతిసరోవర్‌లో 'యూత్ మోటివేషన్'

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ యూత్ వింగ్ ఆధ్వర్యంలో యూత్ మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గచ్చిబౌలిలోని శాంతిసరోవర్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో 'సక్సెస్ మంత్రా' పేరిట శుక్రవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ ఈవి గిరీష్, బ్రహ్మకుమారీస్ డైరెక్టర్ కుల్‌దీప్ దీదీ ప్రత్యేక ఉపన్యాసం చేస్తారు. మరిన్ని వివరాలకు 040 23001234లో సంప్రదించాలి.

కరోనా పరీక్షలు

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం 10 మందికి కొవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగిటివ్ వచ్చిందని నిర్వాహకులు మనోహర్ తెలిపారు. అదేవిధంగా 9 మందికి ఆర్టీపీసీఆర్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు.

26 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి కోర్టు జరిమాన విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆది, ,సోమవారం నిర్వహించిన డ్రంకన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ 26 మందిని మంగళవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 20 మందికి ఒక్కొక్కరికీ రూ.2 వేలు, ఇద్దరికి మూడు వేలు, నలుగురికి రూ.5 వేలు జరిమాన విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

బోనాల జాతరలో ఎమ్మెల్యే



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని సన్మానించిన జాతర నిర్వాహకులు

పటాన్‌చెరు: పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలోని వడ్డెర కాలనీలో మంగళవారం నిర్వహించిన బోనాల జాతరకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోనాల చెక్కుల పంపిణీ

ఆల్విన్‌కాలనీ: బోనాల పండుగకు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 90 దేవాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 25 లక్షల 80 వేల రూపాయల నిధుల చెక్కులను దేవాలయ కమిటీ ప్రతినిధులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గాంధీ మంగళవారం పంపిణీ చేశారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

మాదాపూర్: విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు గ్రామానికి చెందిన బి.వీరవెంకట దుర్గారావు(23) నగరంలోని ఈసీఎల్ వద్ద నివాసముంటున్నాడు. రెండు రోజుల క్రితం మాదాపూర్ మెరీడియన్ స్కూల్ సమీపంలో ఒక సైట్‌లో పనిచేస్తున్నాడు. మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో సైట్‌లో అడ్డంగా ఉన్న వైర్లను పక్కన పెట్టడానికి ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. వెంటనే మాదాపూర్‌లోని మాక్సిప్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్టు డాక్టర్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యాచకుడు మృతి

హఫీజ్‌పేట్ : ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు.. ఈ నెల 14వ తేదీ నల్లగండ్ల రైల్వే అండర్ బ్రిడ్జి కింద గుర్తు తెలియని యాచకుడు అపస్మారక స్థితిలో పడి ఉండగా అటుగా వెళ్తున్న చందానగర్ పోలీసులు ఆ యాచకుడిని గమనించి వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజునగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం కాలనీవాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్‌నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. పనుల్లో జాప్యం లేకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధి కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్ పాల్గొన్నారు.

వానొస్తే.. బురదే



మార్తాండనగర్ బస్తీ నుంచి లింకురోడ్డుకు వెళ్లే దారి బురదమయం

చినుకులకే చిత్తడవుతున్న రహదారులు



కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండనగర్, ప్రేమ్‌నగర్ బస్తీల నుంచి లింక్ రోడ్డుకు వెళ్లే రహదారి వర్షానికి చిత్తడిచిత్తడిగా మారింది. బస్తీలో ఈ రోడ్డు చాలా ముఖ్యమైంది. చిన్నపాటి వర్షానికే రోడ్డు బురదమయం కావడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఇటీవల నాలా విస్తరణ పనులు పూర్తయ్యాయి. నాలా పనుల్లో రోడ్డు గుంతలు పడడంతో బాటు అస్తవ్యస్తంగా మారింది. దీంతో రోడ్లపై నీరు నిల్వ ఉండడంతో దోమలు ప్రబలి స్థానికులు విషజ్వరాల బారిన పడుతున్నారు. కనీస వసతులపై దృష్టి సారించాలని బస్తీవాసులు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. ప్రధానంగా మార్తాండనగర్, ప్రేమ్‌నగర్ రోడ్లు మంజీరా రోడ్డు, బొటానికల్ గార్డెన్‌కు వెళ్ళే లింకురోడ్డుకు కలుస్తుంది. చిన్నపాటి వర్షానికే రోడ్డు చిత్తడిగా మారుతోంది. రోడ్డుపై ఉన్న గుంతలలో డ్రైనేజీ నీరు చేరి పరిసరాలు దుర్గంధంగా మారాయి. వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో ఈ రోడ్డులో వెళ్ళాలంటే గుంతల వల్ల ఏ ప్రమాదం జరుగుతుందో అని భయపడుతున్నారు. వెంటనే సీసీ రోడ్డు వేయాలని బస్తీవాసులు కోరుతున్నారు.

– హఫీజ్‌పేట్

ఇబ్బందులు పడుతున్నాం



మార్తాండనగర్, ప్రేమ్‌నగర్ బస్తీల నుంచి లింకురోడ్డుకు వచ్చే రోడ్డు పూర్తిగా బురదమయంగా మారింది. వర్షం వస్తే చాలు ఒక వైపు చెత్త, మరో వైపు బురదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు రోడ్డు వేయాలి.

–సూరిబాబు, మార్తాండనగర్

రోడ్డు పక్కన చెత్తాచెదారం

జ్వరాలు వస్తున్నాయి



నాలా విస్తరణ పనుల్లో రోడ్డు గుంతలమయంగా మారింది. మురుగు నీరు గుంతలలో నిల్వ ఉండడం వల్ల దోమలు ప్రబలి విష జ్వరాలు వస్తున్నాయి. వృద్ధులు రోడ్డుపైకి వెళ్ళాలంటే జంకుతున్నారు. ఫాగింగ్ చేయాలి.

–పార్థసారథి, ప్రేమ్‌నగర్



రోడ్లపై మురుగు

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



వెస్ట్ జోనల్ కార్యాలయంలో జడ్సీ శ్రీనివాస్‌రెడ్డితో సమావేశమైన ఎమ్మెల్యే గాంధీ

జడ్సీకి సూచించిన ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ వెస్ట్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి సూచించారు. మంగళవారం జోనల్ కార్యాలయంలో జడ్సీని ఎమ్మెల్యే కలిశారు. సమస్యల పరిష్కారం కోసం కొత్త ప్రతిపాదనలు రూపొందించి నిధులు మంజూరు చేయాలని కోరారు. వర్షా కాలంలో లోతట్టు ప్రాంతాలపై అధికారులు దృష్టిసారించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

టీబీ రహిత జిల్లాయే లక్ష్యం

క్షయ నివారణ జిల్లా అధికారి డా.రాజేశ్వరి



మాట్లాడుతున్న డాక్టర్ రాజేశ్వరి

పటాన్‌చెరు టౌన్: టీబీ రహిత జిల్లాగా తయారు చేయడానికి ప్రజలు సహకారించాలని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రాజేశ్వరి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పటాన్‌చెరు మండలం రుద్రారంలో గల ఎంఎస్ఎన్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో టీబీపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఎంఎస్ఎన్ అందిస్తున్న సహకారాన్ని రాష్ట్ర క్షయ నివారణ విభాగం అధికారి జితేంద్ర అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ప్రొడక్షన్ వెంకట్‌రెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, డైరెక్టర్ రమేష్ దాసరి, మేనేజర్ పురుషోత్తం, కోఆర్డినేటర్స్ కృష్ణ, నర్సింలు, అరుణ, చంద్రకళ పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి



మాదాపూర్: విద్యార్థులకు చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలను నేర్పించాలని గచ్చిబౌలి షీ టీమ్స్ సీఐ సునీత పేర్కొన్నారు. మాదాపూర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో మంగళవారం ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగంలో ప్రోత్సహించాలని కోరారు. సమాజాభివృద్ధికి ఉపయోగపడే పలు విషయాలను వివరించాలన్నారు. ఎంపిక చేసిన విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సైలు నిహారిక, భవాని, పాఠశాల ప్రిన్సిపల్ సమీన తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మంగళవారం అన్నదానం



పోచమ్మ ఆలయంలో అన్నదానం చేస్తున్న స్థానిక యువత

రాయదుర్గం: ప్రతి మంగళవారం అన్నదానం చేయాలని సంకల్పించారు నానక్‌రాంగూడవాసులు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు 300 మందికి భోజనం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక యువత పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్థానికులు రమేష్‌గౌడ్, సంజీవరెడ్డి, కిరణ్‌గౌడ్, రాజ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సంతోష్‌సింగ్, శ్రీకాంత్‌రెడ్డి, యువకులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డా.స్వరాజ్యలక్ష్మీ, డాక్టర్ సృజన తదితరులు

ఆరోగ్య మహిళా క్లీనిక్ తనిఖీ

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి యూపీహెచ్‌సీలోని ఆరోగ్య మహిళ క్లీనిక్‌ను ఆ విభాగం స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు. యూపీహెచ్‌సీలోని ఓపీ, ల్యాబ్, ఇతర రికార్డులను ఆమె పరిశీలించి మహిళల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరాజ్యలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా క్లీనిక్‌లు ఆయా కేంద్రాల్లో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సృజన, మెడికల్ ఆఫీసర్ శైలజ కీర్తీ పాల్గొన్నారు.

హెచ్‌సీయూను సందర్శించిన జర్మనీ బృందం



హెచ్‌సీయూ వీసీ ప్రొ.బీజేరావును కలిసిన జర్మనీ ప్రతినిధులు

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని జర్మనీ యూనివర్సిటీ ఆఫ్ గొట్టింగెన్ బృందం మంగళవారం సందర్శించింది. ఈ బృందంలో యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ హెడ్ డాక్టర్ తంజాపాల్కోవ్స్కి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ నేత్ర బండారి, న్యూఢిల్లీలోని గొట్టింగెన్ ఇండియా ఆఫీస్ కంట్రీ హెడ్ డాక్టర్ ఎలిజబెత్ సాంగేట్‌లు ఉన్నారు. ఈ బృందం మొదట హెచ్‌సీయూలో వీసీ ప్రొఫెసర్ బీజేరావుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం ప్రొఫెసర్ బీజేరావు మాట్లాడుతూ రెండు విశ్వవిద్యాలయాల మధ్య సహకారాన్ని విస్తరించేందుకు దృష్టి సారిస్తామన్నారు. ఐఓఈ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘనశ్యామ్ కృష్ణ, ఆర్ అండ్ డీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ స్మరత్ ఎల్ సబత్ విశ్వవిద్యాలయ కార్యకలాపాలు, విద్య, పరిశోధన రంగాలలో వృద్ధి గురించి వారికి వివరించారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

హఫీజ్‌పేట్ : చందానగర్ హుడా కాలనీలోని ప్రముఖ వ్యాపారవేత్తలు అష్టబ్, మహ్మద్ ఇస్మాయిల్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మంగళవారం ఆయన నివాసంలో బీఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చూపు బీఆర్‌ఎస్ వైపే ఉందన్నారు. పార్టీలో కష్టపడ్డవారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మిద్దెల మల్లారెడ్డి, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారవేత్తలు అష్టబ్, మహ్మద్ ఇస్మాయిల్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

గుల్‌మొహర్‌పార్కు కాలనీలో బీజేపీ టిఫిన్ బైఠక్



కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ సీనియర్ నాయకులు

శేరిలింగంపల్లి: గచ్చిబౌలి డివిజన్ గుల్‌మొహర్ పార్కు కాలనీలో బీజేపీ టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు హాజరై టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాయమాటలతో అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ పార్టీ పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ పార్టీ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు కలసికట్టుగా పనిచేయాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎం.రవికుమార్‌యాదవ్, గజ్జెల యోగానంద్, రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, పార్టీ నాయకులు చింతకింది గోవర్ధన్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, పద్మ, నీరటి చంద్రమోహన్, హనుమంత్, రమేష్, ఆంజనేయులు సాగర్, మేరీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ నాయకుల నిరసన

హఫీజ్‌పేట్: రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు హఫీజ్‌పేట్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి వెంటనే అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, వెంకటేష్, భిక్షపతి, శ్రీశైలం, మహేష్, శ్రీనివాస్, జనార్దన్, రాఘవేంద్ర, భరత్‌గాంధీ రెడ్డి, అనిల్‌రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు అఫ్రోజ్, జాన్, ప్రశాంత్, సతీష్, మని, భాను, బాలు, దుర్గారెడ్డి, విశాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ల దొంగలు అరెస్ట్

మాదాపూర్: ఇంటి ముందు పార్క్ చేసిన వాహనాలను దొంగతనం చేస్తున్న వారిని మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఇన్‌స్పెక్టర్ తిరుపతి, క్రైం సీఐ వెంకట్ తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్‌స్టేషన్ పరిధిలోని చందానాయక్‌తండా, కాకతీయహిల్స్, కావూరిహిల్స్ తదితర ప్రాంతాలలో ఇంటి ముందు ఉంచిన బైక్‌లు చోరీ అవుతున్నాయని స్థానికులు మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. మాదాపూర్ క్రైం సిబ్బంది న్యూ బోరబండ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీలు చేస్తుండగా వీరు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురిలో ఒకరు యూసుఫ్‌గూడకి చెందిన మహ్మద్ మొయిన్(21)గా గుర్తించారు. మిగిలిన ఇద్దరు సీసీఎల్‌గా గుర్తించారు.వారి వద్ద నుండి కేటీఎం, గ్లామర్, రెండు యాక్టివాలు రికవరీ చేసినట్టు తెలిపారు. వీటి విలువ దాదాపు రెండు లక్షల రూపాయలు ఉంటాయని తెలిపారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వర్షపు నీటి తొలగింపు

ఆల్విన్‌కాలనీ: వర్షానికి ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో రోడ్డుపై వర్షపు నీటిని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ మంగళవారం తొలగింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో వర్షపు నీరు ఎక్కడ నిలిచినా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో ప్రజలందరు ఇళ్లను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కరెంట్ స్తంభాలను తాకరాదని, ముఖ్యంగా చిన్న పిల్లలు కరెంట్ స్తంభాల వరకు పోకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, సాయిగౌడ్, పద్మయ్య, రాజన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల జాతర



ఎన్టీఆర్ కాలనీలో తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు



జాతరలో పాల్గొన్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్



సాయినగర్‌లో తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ తదితరులు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లిలోని నల్లగండ్ల కూరగాయల మార్కెట్‌లో మంగళవారం బోనాల ఉత్సవాలను నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగంనాగేందర్‌యాదవ్ అమ్మవారి పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరేశంగౌడ్, రాంచందర్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఖాజాపాషా, రాంచందర్ యాదవ్, అజీమ్, సాయి, వ్యాపారులు, భక్తులు పాల్గొన్నారు.

తొట్టెల ఊరేగింపు

మాదాపూర్: మాదాపూర్ డివిజన్‌లోని సాయినగర్‌లో మంగళవారం తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండగను వైభవోపేతంగా నిర్వహించేందుకు కావాల్సిన వసతులను కల్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గణేశ్ ముదిరాజ్, బీఆర్‌ఎస్ నాయకులు ఎ.శ్రీనివాస్, సహదేవ్, సుబ్బు కాలనీవాసులు పాల్గొన్నారు.

గోపన్‌పల్లిలో..

రాయదుర్గం: బోనాల జాతరను పురస్కరించుకుని గోపన్‌పల్లిలోని ఎన్టీఆర్‌కాలనీ, రాయదుర్గంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపులో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేష్‌ముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్, సత్యనారాయణ, సురేందర్, నర్సింహరాజు, ప్రవీణ్, రాకేష్, సతీష్, మహేష్, అశోక్, కాలనీవాసులు పాల్గొన్నారు.